AALo2A129C

ಬಿರುಗಾಳಿ

ಶ್ರೀಧರ

ل-١

AALoQ A129 H=7.0 ω=4.9

త్యాగరాజ

[ఖండకావ్యం]

"దాశరథి"

విరోధి

శ్రావణం

సర్వస్వామ్యములు

గ్రంథకర్త వి.

సాహితీపేఖలి

౨

రూపాయిన్నర

సాహితీమేఖల

సంపాదకీయము

—❁—

మా ''సాహితీమేఖల'' తెలంగాణమందు ఒక పుష్కరమునుండి ఆంధ్రభాషా సేవకు నిలయమై అలరారుతున్నది. విఖ్యాత సాహితీపరులు కవిరత్న శ్రీ అంబటిపూడి వెంకటరత్నంగారి ఉత్తమకావ్యములను, నాటకములను, ప్రచురించి తెలంగాణమున నూతన ప్రభాతకాంతులు విరజిమ్మినది సాహితీమేఖల. 'మైనాదేవి' 'ప్రణయవాహిని' 'వత్సలుడు' 'దక్షిణ' మాప్రచురణలే. కవితాతపస్వులరచనలను ప్రచురించుటయేకాక వారిని సన్మానించుట, వారి మహాతపస్య నిర్విఘ్నముగా కొనసాగుటకు వలయు సహకారమును నెరపుటయందు ప్రధానాసక్తి చూపినది సాహిత్యమేఖల. దీనికి తారకాణముగా శ్రీ దాశరథిని పదిసంవత్సరాలక్రితం ప్రప్రథమముగా సన్మానించి ప్రోత్సహించటము జరిగినది.


ఈమాటు శ్రీ దాశరథి ఖండకావ్యరచనలను ప్రప్రథమమున సంపుటీకరించి—అగ్నిధార—ప్రకటించి అభినవ్య భవ్య రుచులను ఆంధ్రలోకానికి అందించుతున్నాం. సాహితీమేఖల సర్వదా తన చిరుగంటల ఘలంఘులలతో ఆంధ్రసాహితీరంగమును మంగళనినాద పరిశోభితం చేయగలదు.

ఆంధ్రరసికులు మా ఈ ప్రచురణను అందుకొని హర్షించగలరని ఆశిస్తున్నాం.

అగ్నిధారలో క్రొడీకరించిన ఖండికలను, మాత్రిభూమి, ప్రజామిత్ర, గోకొండ, సారథి, అభ్యుదయ, విశాలాంధ్ర మొదలైన పత్రికలనుండి సేకరించినాము. కావున ఆపత్రికలకు మా కృతజ్ఞత.

ఈపుస్తకమునకు కోరినంతనే పీఠిక వ్రాసియిచ్చిన మిత్రులకు ప్రచురణకు తోడ్పడిన మిత్రులకు ధన్యవాదాలు.

ఇట్లు భాషాసేవకుడు,



వ్యవహర్త.



తొలిపలుకు

—:o:—

అగ్నిధార యను గ్రంథనామకరణకు యీ ఖండకావ్యసంపుటి యొక్క ప్రత్యేకతను రచయిత వ్యక్తిత్వమును సూచించు చున్నది. గ్రంథకర్త శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు. తెలంగాణ యువకవులలో అగ్రగణ్యుడు. ఆయన హృదయమును కుములపెట్టిన పొగలు, సెగలు పైకి ఉబికివచ్చి యీ గ్రంథములో అక్షరరూపము దాల్చినవి.

ఆధునికయుగము తెలుగుసాహిత్యములో అభ్యుదయయుగమని చెప్పవచ్చును. భావకవిత ఇంచుమించుగా ఆధునిక తెలుగు సాహిత్యమునుండి నిష్క్రమించిన గోదావరీనదీవారి పూరముగాని, కృష్ణా తరంగపంక్తులుగాని అభ్యుదయకవిత్వములో గానుపించవు. ప్రియసినిగూర్చిన ప్రేమగీతాలు ఆధునిక కవులకు ఆకర్షించుటలేదు. గులాబిగుత్తులు, పన్నీటిజల్లులు, వలపుతలపులు, వెన్నెలవిహారాలు, తూగుటుయ్యాలలు నేటి కవితావీధులలో కానరావు. "ఏజాతిచరిత్ర జూచినా, ఏమున్నది గర్వకారణం; నరజాతిచరిత్రమంతా పరపీడనపరాయణత్వం" అని పలికిన శ్రీ శ్రీ తెలుగుకవిత్వములో ఒక కొత్త మార్గము త్రొక్కినారు. ఈ సాంప్రదాయము ననుసరించి కవిత్వముప్రాయు యువకులలో శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు పరిముఖులు. ఆగర్భశ్రీనాథునికి, అనాథునికి మధ్య చిరకాలమునుండి జరుగుచున్న సంఘర్షణయే మా దాశరథి కవితావస్తువు.

తెలుగుసాహిత్యములో ఇదియొక విస్వత్మకమగు మార్పు ఈమార్పునకు మన ఆర్థిక సాంఘిక పరిస్థితులే కారణమని చెప్పవచ్చును. నేడు మనదేశములో ఆర్థికముగా ఒక గొప్ప విప్లవము జరుగుచున్నది. రాజరికము, పెట్టుబడివిధానములమీద ఒక ప్రతిరుగుబాటు జరుగుచున్నది. సాహిత్యములోగూడ యిట్టి తిరుగుబాటే గనపడుచున్నది. ఈ తిరుగుబాటుకు దాశరథి కవిత్వము ఉత్కృష్టనిదర్శనము.

తెలంగాణము నాజన్మభూమి యని దాశరథి గర్వించును. "నా తెలంగాణ కోటిరత్నాలవీణ" అని యన్నాడు. శ్రీ గురుజాడ అప్పారావు "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్" అనిచెప్పినారు. అదేవిధముగా దాశరథి తెలంగాణము తైతుదే అనిధ్వంకాకొట్టి వచించినారు. తెలంగాణ తైతు కష్ట సుఖములే దాశరథి కవితాసామగ్రి.

దున్నినవానిదే భూమి యను సిద్ధాంతము యీనాడు సర్వదా అంగీకరింపబడుచున్నది. ఈసిద్ధాంతమునే దాశరథికవిత్వము కూడ ప్రతిపాదించుచున్నది. నిలువనీడలేని, నిస్వార్థనీచమాన వుని అభ్యుదయమే దాశరథికవిత్వమునకు ఆదర్శము, ప్రేరణ, సజ్జబువ్వకోసరమై లజ్జవిడిచి చిరిగినచీరలతో ముజ్జగాలు తిరిగే పేదల ఎంగిలిమెతుకులు దొంగిలించి "బంగారం పొంగించిన ధనికులను మింగాలని దొంగచాటుగా కాలము తొంగిచూచి నది" అని దాశరథి హెచ్చరిక. 'నీపిల్లలను ఇల్లాలిని కిల్లీమాదిరిగా నమిలే మిల్లుమ్యాగ్నెట్లు, నీవేడినెత్తురులో షవర్ బాత్ తీసు

కొనే భువనైకప్రభువులు, ఆధిక్యతను ఉంచగూడ'దని దాశరథి కార్మికులను ప్రేరేపించుచున్నారు. కావునయే యీయన వ్రాతలు నరాలకు అగ్గినిపెట్టి, మెదడుకు ఉడుకు లెక్కించుచున్నవి. "పీడితప్రజావాహినికి మైక్ అమర్చి అభవాదులకున్ వినిపింపజేసెదన్" అని యీయన గొంతెత్తి పలుకుచున్నారు. బ్రితుకువిలువలు నశించి పాడుపడిన యీస్వార్థప్రపంచములో విప్లవాగ్నుల తుఫానును లేపుచున్నది నిజముగా యీయన కవిత్వము.

గతసంవత్సరము తెలంగాణమంతయును కుంపటిలోపడి నిప్పులలో మాడిపోయినదని చెప్పిన అతిశయోక్తి కాజాలదు. ఆనాటి ప్రజలకష్టాలు దాశరథిని కాలకుదునిజేసెను. కావునయే "వర్ణాలకు, రణాలకు, మరణాలకు, మానవప్రాణహరణాలకు, హద్దూపద్దూ వుండని కరకుతురకరాజ్యములో చిరభేరి విరమించిన బ్రతకమా! కడుపులిండ గంజినీళ్ళు గతుకమా!" అని ఆయన దీర్ఘనిశ్వాసము విడిచినారు. నిజానికి ఆ దినాలు అట్టివి. ఆ గండమునుండి యెట్లు బ్రతికి బయటపడినామాయని కడు ఆశ్చర్యము కలుగుచున్నది. అన్నార్తులు, అనాథలు ఉండని నవయుగానికి, కరువులేని కాలమునకు ఎమరు చూచుచున్నాడు దాశరథి.

తెలంగాణలో జరిగిన ఆస్తులకోపిడులు, పడతులమానాల అపహరణము, ఊళ్ళకుఊళ్ళు అగ్గిపెట్టి, తల్లిపిల్లలకడుపు కొట్టిన దుర్మార్గము మున్నగుసంఘటనలు దాశరథి హృదయములో

నిప్పుకణికలను వెదజల్లినవి. తత్ఫలితముగా చెలరేగిన ధూమ జ్వాలలు తెలంగాణ సమర సాహిత్యముగా పరిణమించినవి. జగత్తంతా రగుల్కొన్న క్రోధజ్వాల ఊరకపోవని, ఆదుర్దా ర్లాలకు కారకులైనవారిని దాశరథికవివాణి శపించినది.

నేడు తెలంగాణాలో కవులెందరో యున్నారు. కాని పీడిత ప్రజలసమస్యలకు ప్రాధాన్యతయిచ్చి, గొంతెత్తి చెప్పగలిగిన కవినాణిదాశరథియే. జనసామాన్యముయొక్కహృదయాలలోని ఆకాంక్షలను గట్టిగా, శక్తివంతముగా వ్యక్తీకరించిన ఆంధ్రావని యువకుడు మరొక్కడు లేడనిచెప్పిన అతిశయోక్తికాదు. దౌర్జన్యము, అన్యాయము, అక్రమములనూవ తిరుగుబాటే ఒకమాటులో దాశరథికవిత్వము.

దాశరథికి ఉజ్వలమగు సారస్వతభవిష్యత్తు గలదు. భగవంతుడు ఆయనకు దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించుగాక !

హైదరాబాదు
15—8—49

మేకలకల్లరాజుశర్మ

ఓ
జనతా
నతాంజలి పుటోజ్జ్వల
కోష్ణ నవోష్ణ రక్త ధారా జలసిక్త
పాద కమల ద్వయ శోభి మనోజ్ఞ దేహ రేఖా
జయభారతీ !
యుగ యుగమ్ముల పున్నెపుపంట వీవు
నీ పూజకు తెచ్చినాడ నిదె
పొంగిన గుండియ నిండు పద్దెకుల్.

జండా ఒక్కటె మూడు వన్నెలది ;
దేశంబొక్కటే భారతాఖండా సేతు హిమాచలోర్వర;
కవీట్కాండమ్ములోనన్ రవీంద్రుండొక్కండె కవీంద్రుడు ;
ఊర్జిత జగద్యుద్ధాలలో శాంతికోదండోద్యద్విజయుండు
గాంధి ఒకడే, తల్లీ ! మహాభారతీ !

ధర్మచక్రము

నాడు కళింగసంగరము
నం దొక లక్షగళాల నెత్తు హా
రాడిన జూడజాలక ధ
రాతలి శాంతి సుధాప్రవాహ మ
ప్రాడుటకోసమై బ్రతుకు
నంజలి పట్టిన మా ఆశోక స
మ్రా డురుధర్మచక్రము పు
రా ప్రతిభా పరిణద్ధ మయ్యెజిన్.

రా తు డి !

ప్రాణము లొడ్డి ఘోర గహ
నాటవులన్ బడగొట్టి మంచి మా
గాణములన్ సృజించి ఎసు
కల్ నుసిజేసి పొలాలు దున్ని భో
షాణములక్ నవాబునకు
స్వర్ణము నింపిన వైతుడే, తెలం
గాణము వైతుడే ; ముసలి
నక్కకు రాచరికంబు దక్కునే ?

ఓ నిజాము పిశాచమా ! కానరాడు
నిన్నుబోలిన రాజు మా కెన్నడేని ;
తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు
నా తెలంగాణ, కోటి రత్నాలవీణ.

ఉష

రక్తిల లోచనమ్మ్మెలు క
ళ్ళారసధారల పారణమ్మ్మెలో
వ్యక్తము లయ్యో నా నుదుటి
యందున కెంపులుదేరి, సిశ్చలా
వ్యక్తసమాధిలోన కల
మంది నిషా విష మెక్కి-రాగ నా
రక్తముతో ఉషా కరత
లమ్మ్మెలలో కవనమ్మ్మె లల్లెదన్.

అదిగో ! ఉషాకుమారి, దర
హాసముతో ఉదయాంగణంపు సం
పదలను కుంకుమాంజలులు
పట్టుటకై జలతారుచీరతో

కదలెడు కొనలో తెలుగు
గడ్డకు వెల్గులపోయుచున్న, దు
న్మద గజరాజయాన, మధు
మాస విలాస వికాస భాసయై.

తెలతెల వారు జామునన
తీర్చితి నా కవితాంజనమ్ము నా
కలములలోన : ఈ కరడు
గట్టిన గుండెల రక్తనాహినుల్
జలజల బార కుచ్చికలు
బార్చెడి బోషసరాగకన్యకా
జ్వాల మధురాధరోష్ఠమున
జల్లెన నా కవితామృతాంబువుల్.

ఆమని

ఆమని ప్రొద్దుట మలయ
మందలి చందన గంధవాహముల్
నా మునివాకిటన్ బడి స
లామములోడ కవాతు జేసి, ఆ
మ్రా ముకుళ్ళాలలోల విర
వించిన వౌష సనాట్యముల్; నిరా
శా మృతజీవ్రలార ! మధు
శాలికలో చషకమ్ము నెత్తుడా !

బ్రతుకులు దీర్ఘ రాత్రముల
భాతి చలింప విషాద-దంష్ట్రిలన్
చితికి, విశాలమౌ ప్రకృతి
నింపిన సంపద లెల్ల వీడి, దు
ర్గతికయి కుందు మానవుల
కై కవితా మదిరాను పానమే
అతులిత మోహనౌషధము ;
ఆమనిలో చషకమ్ము నెత్తుడా !

అదిగో ! వసంతరాజు, పువు
టమ్మ్రొలతో మము డేగుదెంచగా
మృదుల రసాల కౌసుమ స
మ్మిశ్రిత నూతన వాసనా మహో
నదుల నవాగతుం డయియెు :
నా ప్రియురాలి నవాధరోష్ఠమం
దెదియెు రచ్ఛదమ్మ్రొ కను
పించె సురా చషకమ్మ్రొ నొక్కొనో !

నా ప్రియురాలు నందనవ
నమ్మ్రొల పూభ్రల ఆంట్లు లెచ్చి నా
కప్రపుతోటలో మడుచు
కట్టిన ; దా కుసుమాల మాలలో
అప్రతిమాన కింపురుష
హాసములే కనుపించునంట ! ప్రే
మప్రసవాల్ు, మానస సు
మాలు, ప్రియూ దరహాస సూనముల్.

ఉగాది

రిక్కలు రాలిపోవ విద
ళించు ఉషో గగనాంగ భాగ మ
ల్లొక్కొక్కమారు కొప్పుఁజుట్టు
లొలుకగ తళుకులపైట జార్చుచున్
చక్కనిలేమ యొక్కతె ని
షా గొని వేపపువ్వు ప్రసాదముల్
మెక్కుమటంచు పంచినది
మెక్కితి చక్కదనంపు తీపితో.

ఆవును, ఉగాది వచ్చు సమ
యంబున వెచ్చని వేపపూల మా
ధవు డరుదెంచినాడు, బహు
ధా పరిరమ్య వసంత శాంత సా
ధ్య వికచ మల్లికా మధుర
హాస విలాస వికాస భావసం
భవ నవ నవ్య భవ్యగరి
మా నత నూతన వత్సరాజుగా.

ఆవును, ఉగాది వచ్చె, పది
యారుకళల్ నశియించిపోయి న
ల్లవడిన చంద్రికాగృహము
లన్ కళ దేరెను, దారి తప్పి పె
ల్లవిసిన బాటసారి రస
నాగ్రమునందు మధూకమాలికా
స్రవ మధు విస్రుష్మ్మలు వి
రాజిలె తాపము నింక పెంచగా.

పేప పూత చేత ఉూపిరాడని గుడ
మధుర ధార తిక్తమై చెలంగె;
చింతగుజ్జులోన చిక్కిన పసిమావి
పిందె లందు వగరు మందగించె.

ఈ ఉషఃకన్య కన్నులలో అమోఘ
నవ్య వాసంత కాంతులు నాటుకొనియె;
పాతకాలము పోయెను, లేత కాల
మరుగుదెంచె 'విరోధి' నామాంతరమున.

రుధిరసంధ్య

పూచిన మోదుగుంబువుల
పుక్కిటినుండి వసంతరాజు ర
క్తాచమనంబుసేయు సమ
యం బిది ; సాంధ్యపరాగరాగ గో
రోచన కాంతివుంజీత వి
రోచన లోచన రోచిరుజ్జ్వలం
బై, చరమాచలాగ్ర శిఖ
రాంతర దంతురమై చెలంగెడిన్.

ఘుమఘుమ లాడసాగినవి
తూరుపుదారుల మోదుగుం బువ్వుల్
బొమ ముడివెట్టి యాడినవి
పొన్నలు గన్నేరు కన్న మొక్కలున్ :
ఘుమఘుమ లాడిపోయినది
కుంకుమ పూజవరాలు : మాధవీ
ప్రమద మొయ్యారమై నదికి
పక్కగ మాపిని కాగలించెడిన్.

వెచ్చని కంటినీటి నిక
పిండెద నా కలమందనండి ; క్రో
వ్విచ్చిన మావిపూలు గురి
వెట్టి అనంగుడు పొంగికొ క్కు; గో
ర్వెచ్చని పారిజాతములు
విచ్చెను యీవనసీమలందు : నా
విచ్చపుగుండె ప్రేయసిని
వేడును కౌగిలిభిక్ష పెట్టగా.

* *
*

అగ్నిజ్వాలిక హోలిక
నగ్నముగా నాట్యమాడు నవవాసంతో
ద్యగ్ని పలాశప్రసవా
లగ్న జపాలక్తరక్తరమ కనుపించెన్,

* *
*

జ్వాలాతోరణము

జ్వాలాతోరణమాల కొండసిగపై
బంధించినా రెవ్వరో
బాలా ! మాధవమాస వాసరములన్
ప్రత్యగ్రమాధ్వీక ప్ర
ష్పాలన్ బంభర కంబుకంధరలు త
ప్పున్ ద్రావి నిద్రింపగా
కాలజ్వాలలు చుట్టుముట్టినవి సా
ఖీ ధ్వంసకాగ్నేయముల్.

మండలు

తన నీడలో తానె కునికిపాటులు పడు
ఖర్రి గుండెలయెండ లెర్రనయ్యె
పచ్చ పచ్చని ఆకు బ్రితుకు చూడగలేక
మర్రిపండులకన్ను లెర్రనయ్యె
పైనుండి 'వారి' రాబడిలేక సెలకన్నె
చిక్కు-చు శల్యావశిష్టమయ్యె
క్షాగింటి వేడిలో క్షాగిన మేనికి
శీతోపచార మాన్నేషమయ్యె

నివ్వపూవుల మోదగు కొప్పలోన
అడవిజడ యెల్ల ముడివడి అడగియుండె
ఎండిపోయిన వాగుల నిండిపోయె
నెండమావులు గ్రీష్మంపు కెండలంచు.

చలిచలి పోయి గాడుప్పులు
సాగిన వేడుపుతోడ క్షేడి యూ
ర్పులను పెళార్చుచున్ : గహన
ముల్ దహనమ్మ్రాల బిల్వసాగె మా

వులు కుసుమింపసాగె, వల
పుల్ ప్రసవింపగసాగె డొక్క 'లా
కలి, కలి, అంబలీ' అనుచు
క్రమ్మర కేకలు వేయసాగెడిన్.

శీత వాత క్రకచముల కోతవడిన
నా నరాల క్కిని వెట్టి బూసినాడు
పాడు మొండికాలపు దుండగీడు : నన్ను
పాడుకోనీడు పూవ్వల జాడలందు.

శీత మేఘగానె చిచ్చు లేతెంచును
చిచ్చు లేగినంత చ్చోట్టు మిట్టు
గట్టు పుట్ట కలిపి కొట్టెడి జడివాన
లరుగుదెంచు ; గుండియలు క్రవించు.

ఏమిటో ఈ జగత్తు ! సహింపరాని
షడ్రుతు గణ మిది : జీవిత స్వర్గ మెల్ల
నరకమైన విషాద మానవుడు వీడు :
నరపతుల కెల్ల ఘోర దానవుడు వీడు.

పాట లెల్లా!

ఇది నిదాఘము : ఇందు సహింపరాని
వేడి యెడ్పించుచున్నది : పాడువడిన
గోడలందున జైలులో పాడినాడ
వాడిపోసున్న పూ మొగ్గపైని పాట.

మండు టెండల క్రాగిన గుండె నేత్రు
బండ వారిన మనసులో నుండి జారి
పచ్చ పచ్చని పూ మొగ్గపై నటించి
ఎర్రి వార్చిన దీగ్రీష్మ మేడిపించ.

చల్ల చల్లని వాగులన్ చిల్ల్లుచున్న
తుంపురుల గుంపులోన కాలంపు కన్నె
తాన మాడినదో ! రసోద్యానవాటి
వలువ విచ్చుక నృత్యాలు సలిపె నేమొ !

ఈ యెండకాలమ్మ్నాలో యెన్ని వర్షాలు
దాగియున్నవో ! చూడసాగినాను ;
ఆ యెడారి పొలాలలో యెన్ని గంగలు
పొంగునో ! యని చూడబోయినాను ;
ఆయాసపడు జైలులో యెన్ని ప్రజల రా
జ్యము లున్నవో ! యని యడిగినాను ;
నిరుపేదవాని నెత్తుకు చుక్కలో నెన్ని
విప్లవాలో ! యని వెదకినాను ;

నీళ్ళలో నిప్పమాదిరి నిప్పులోన
నీళ్ళనూదిరి, కష్టాల నీడలందు
సుఖము నివసించునంట ! ఉస్సు రను వేడి
ఊపిరిలోన పరిమళా లున్న వంట !

ఈ కాలానల కీలికా వితతిలో
ఏ యిల్లు ! యే వూరు ! యే
లోకం బాగును ! ఎంద రెందరు దరి
ద్రులో చచ్చిరో ! ఏ సతీ

శోకం బాకస మంటుచున్నదో ! సుతుల్
చుట్టాలు చల్లారికో ?
నాకున్ నీకు గణింప శక్యమె? దురం
తక్రాంతి కాలార్భటుల్.

ఇట వసంతము లేదు, సహింపరాని
గ్రీష్మ హేమంత కాల కాళికలెగాని ;
ఇట ఉషస్సులు లేవు ; భరింపరాని
అంబువాహ సందోహ నిశ్శ్వాసకాని.

పెన్నెలలు లేవ్ర, పున్నమకన్నె లేమ,
పైడివన్నెల నెలవంక జాడ లేమ,
చుక్కలే లేవు, ఆకాశ శోకవీధి
భూమధామమ్ము, దుఃఖ సంగ్రామభూమి.

కాలదైవజ్ఞు డీ జగత్కన్య హస్త
తలము దర్శించి జ్యోతిషమ్ములు వచించు
"పరుల హింసించువారలు బాగుపడెడు
మాట వట్టిది, నాశన మ్మాటు నిజము."

ఋతుపట్కము

బాకా లూది పికాధిరాజు దెసలన్
పల్కించె; మార్మ్రోతలన్
చీకాకై శుక శారికా గణము వి
చిట్టన్ నోళ్ళు నీళ్ళంచు ; నా
ళీక శ్రీక సరస్తటమ్ములల రసా
లీ పాక ధారా రసం
బా కంఠమ్ములగ్ర దావ రాగదవె బా
లా ! ఆమ్ర పాక స్తనీ !

*

తాపము నోపజాలను మ
దప్రమదా ! అదిగో ! రసాలవున్
తోపుల కాపు లుందము ; న
దుల్ కలయూడెడి సంగమాలలో

మాపులు దాటవేతము , క్ర
మమ్మగ ఊపిరము గ్రీష్మ మేఘగా
కేపు పయోద వాదములు
రేగును సాగును శీతవాతముల్,

*

వానలలోన, క్రొంజలువ
వాగులలో వడగళ్ళలో పసం
దైన పయంటయున్ సిరుము
నంటిన చీరెయు నాని పోవ రా
వే ననకన్నె ! కొంకున చ
లించెను నీ తనువల్లి యెల్ల, శి
తానిలధారలో వలువ
లారగ గట్టుము నా బుజాలపై.

*

చుక్కలు దాటి చెంగలువ
సుందరి నొక్కగ చక్క వచ్చినా
డక్కుముదా మనోహరుడు,
అచ్చపు వెన్నెల గిన్నెలందునన్
చిక్కని తేనె పోసికొని
చిన్నని పొన్నని కన్నెవాగులు
దొక్కొక పాద మూని నడ
లొత్తును చేపలు మ్రింగునో యనన్.

*

చలిచలి, చాలి, చాలని 'ర
బాయి'ని కప్పుక కన్ను మూసి ని
ద్రలు వడబోసి స్వప్నములు
కాంతి ప్రియాధర మూరగించి ఆ

కలి దిగజెట్టి వత్తును ; జ
గత్తును మొత్తము 'మెత్త' కిందనే
నలిపి 'చలీ చలీ' యనుచు
నాలుక దప్పి గొనన్ జించనా ?

*

ఆకులు రాలిపోయె, దెస
లన్నిట చీరెలు జారిపోయె ; న
గ్నీకృతమై మహోపకృతి
నేలకు మోమును వాల్చె ; దుష్టవా
తాకులమై శరీరము, హృ
దంతర మంతయు బీట లెత్తె ; బా
లా ! కటి పోకమ్ములు విష
లాగెవ శైశిర కాల ధర్మగా.

*

వాసంతిక

ఓ వాసంత కుమారి ! నీ పెదవ్రలం
దూరెన్ మరందాంబు ధా
రా వాహిపూరము ; తాగివినాడ వుడిసి
శ్యాన్, చెంబులన్, బిందెలన్;
రావే, నా హృదయంపు సైకత ధరా
రంగాన పొంగారి శో
భా వాల్లభ్యము నగ్గలింపుము ; మధు
ప్రాభాతిక స్వామినీ !

నీ మను బుగ్గలందు రమ
ణీ ! అరుణారుణ బాలభానుడే
లా నటనార్థియై ఉదయ
రాగమునన్ పరువెత్తి వచ్చు ? వ్రి

అగ్నిధార

స్థానిత తీక్షతన్ మధుర
తాండవ మాడును ! నా కలంపు ని
న్నాణముతో రచింతు లల
నా ! నును చెక్కులపైని కావ్యముల్.

పచ్చని చెట్టుక్రింద తెల
వారక ముం దొకనాడు నీవు నేన్
వచ్చితి మొక్కమాకుగ ; భ
వత్సుకుమార కరాంగుళీయుకం
బిచ్చితి, నాదు వేలునకు
పెట్టితి వెన్నడు నన్ను వీడకో
వెచ్చనివాడ ! యంచు శల
విచ్చితి వో మధు మాధుకస్యకా !

వసంతకుమారి రాక

నా వాసంత కుమారి వచ్చినది పి
ణా వాదనానంద సం
ధ్యా వీచీ పరిజల్పిత స్తన కటీ
నాభి ప్రదేశాలతో :
నా వాసంత కుమారి విచ్చినది వు
న్నాగ ప్రసూనాంబర
శ్రీ విన్యాసముతోడ నా కొరకు కా
చీ కింకిణీ నాదమై.

కంకణ కింకిణీ చకచ
క ప్రణినాదముతోడ వచ్చి నా
వంక నెదిర్చి చూచినది,
సంకజపాణి దృగంచలాన సా
యం కమలాలయ పరిసవ
హాస విలాసము కానుపించె ; సా
లంకృత కన్యవోలె రతి
రాజకుమారిక వోలె చూపఱెన్.

అగ్నిధార

ఆయమ నా హృదంతర వి
హాయస వీధుల కప్పుకొన్న జ్యో
త్స్నెయ శశాంకమో ? దశది
శి విశదోజ్జ్వల సుప్రభాత దే
శీయ మనోజ్ఞరాగ రవి
సిఁధుర బంధురకాంతి బింబమో ?
ఏ ఉపమానమున్ తొలక
రింపదు నా హృదయోర్వరాతలిన్.

* *
*

అట నివసింతమూ ! సఖి, న
వారుణ వల్లవికా రసాల ని
ష్కుటముల గూఢ కటికొని
కోయిల కూయిలుచోట, కోటి సం
కటములు మాటువెట్టి వడ
గాడ్పుల యేడ్పులు దాటి శీతలా
త్కుట జలపాత తీరముల
కాలము వేలము వేసికొందమా ?

వానలు

భగ్గున మండు గ్రీష్మ ఋతు
వాసర తాపము లొక్క మారుగా
తగ్గెను ; వాన గాడుపులు
తాకెను, సోకెను సన్న జాజి పూ
మొగ్గలపై తుషారములు ;
పొంగిన బంగరు చన్నుదోయితో
డిగ్గె విహాయసమ్మ్మును త
టిన్నటి నన్ వరియించుకోసమై.

మామిడి పూచి పోయినది
మాధవుడే అపుడెంచి పోయె, 'కూ,
కూ : మధు కోకిలా, ప్రణయ
కూజితముల్ వినిపించకుండె ; ఆ

అమని శోభలే వరద
లై పరువెత్తెను వానలోన : బా
లా ! ముకుళాయమాన వకు
ళమ్ములలో మకరంద మెత్తుమా !

జలదాదేశిత వర్షధారలు ప్రవే
శం బయ్యె విశ్వంభరా
తలి ; శఁపాలతికావితానములు రా
ద్ధాంతమ్ముగా వజ్రదం
డ లయాఘాత జయప్రదర్శనము స
ల్పన్ జూచెఁ ; ఆకాశ వీ
ధులలో కొండలు దేరి పోయినవి యా
దోనాధ గర్భంబులన్.

గుటగుట ప్రాగివేసె చిను
తల్ భువి క్రక్కిన వేడి నెల్ల ; ఆ
రటపడి మ్రగ్గిపోవు ఉద
రమ్మ్లలు చల్లవడెన్ ; తటిన్నటీ
కటక రటత్ సువర్ణ జయ
ఘంటలు కింకిణికా రుళిరుళ్ళో
త్కటమయి వీను సోకె వడ
గళ్లు పటాపట నేల రాలగన్.

చంద్రోదయం

వచ్చినవాడు చంద్రముడు
పాలసముద్రపు మూలనుండి గో
క్షీచ్ఛని మొగడల్ మెసవి
రే జవరాలి వరాల బుగ్గలన్
గిచ్చి నవారణాస్ర మొలి
కించుచు తూరుపులోన—కాగడా
తెచ్చెనో ఆ రకాసి జిగి
దేరిన వెన్నెల జ్వాల లెత్తగా.

కవీ!

నరకాగ్నిన్ బడి క్రుంగుచున్న నను గం
ధర్వాప్సరః కామినీ
తరుణ స్వాదు నవోపగూహన పధాం
తర్వర్తిగా జేసి దు
ర్భర దారిద్ర్య పిశాచినీ రుధిర ధా
రాక్రూర దంష్ట్రాళి ప్రఘూ
ర రిరంసా పరిఘ్నతన్ మరపు నో
దన్ జేతువోయీ ! కవీ !

సంధ్యాలయ మూర్తి

లయసంధ్యా శివమూర్తి! హే ప్రళయవే
ళా రుద్రమూర్తే! భవ
న్నయన జ్వాలలలో జరా మరణ బా
ధా రాక్షసుల్ బూదియై
పయనించున్; నవసాంధ్య పద్మకళికా
ప్రతీక్షరాగోదయ
ప్రియ గంగా శివమూర్తి! బ్రోవగను రా
వే చుదీచూడామణీ!

నాగావళీ దివ్య భోగ రాగమ్ములా
బావనల్లికలందు బడసినావు;
హాలాహలాయూత కీలావళీ పూత
గళమందు నీలమ్ము కట్టినావు;
భంగ రంగానంగ శృంగార గంగాన
దీ వారి కోకాది పిసినావు;
ప్రళయాగ్ని నగ్నధారా కాంతిపూరమ్ము
ఫాలభాగమునందు దాలిచితివి;

రుద్రమూర్తి! భవదీయ రుచ్ల దేహ
కాంతిలో అప్సరసలకే కన్ను కుట్టెన్;
పార్వతీదేవి నీ దివ్య పాదసీమ
తనదు యీవన మెల్ల అర్పణము చేసె.

కాలికి గజ్జె కట్టికొని
కావిమెరుంగుల సండె గడ్డపై
మేలి గజాజినాంబరము
మేన ధరించి అనేకతీర్ల న్మృ
త్యాలను సేతువంట! తల
యందలి ప్రేయసి నూచదంట! సం
ధ్యా లయమూర్తి! నాట్యకళ
యందున లోకము మోసపుత్తువే!

నీ నీలాలక బంధ మందలి భవా
నీ గాంగ రంగత్తరం.
గానన్ బాల శశాంకమూర్తి అమృత
స్నానమ్మొలన్ జేయు న

యా ! నీ కింకిణికా కుణుకుక్కణు రవం
బాలించి బ్రహ్మాండమే
ఆనందమ్మున నృత్య మాడును మహా
ఢ్మా! నాగభూషా విభో !

నీ సుకుమార పాదముల
నింగి తురంగధరుండు వెన్నెలల్
దోసిట బోసి తెచ్చి అము
రుల్ వులకించక తాన మాచ్చు ; వి
న్యాస విలాస హాసముల
నాట్యము చేసెడి నీ కరాంగుళీ
ప్రాసముతో అవంగుము జ
రా మరణమ్ములు దక్కి నిక్కెడిన్.

కుడి హస్తమ్మున శూల మెత్తెడవు ది
క్కుల్ పిండిగా ధక్క- చ
ప్పుడు గావింతు మరొక్క-హస్తమున ; ని
ప్పుల్ గక్కు నీ కంటిలో
పిడుగుల్ పిల్లలు పెట్టుకొన్నవి ; మహా
మేఘావళీ గర్జనల్
గుడగుంచమ్ముల నాడుకొన్నవి, శిరః
కోకారి, నీ ధక్క-లో.

నటస్వామి

చరమగిరి కూట భాగాన తెరచినారు
నాట్య శాలలు ; సంధ్యా పినాక పాణి
గ్లుల గల్లున గజ్జెలు కట్టి యూడి
యెల్లలోకాల జోకొట్టి కళ్ళుమూయు.

బాల చంద్రుడు శృంగాలు వంచికొనగ
రింగు రింగున గంగమ్మ పొంగిపోవ
నాగసర్పాలు గాలి బోనాలు విడువ
నాట్య మాడెను సంధ్యా పినాకపాణి.

ఖర్వమై పోయె కైలాస పర్వతాలు ;
మేరుచాపము వంగి కంపింప సాగె ;
పాణినీయాలు డమరు శబ్దాన పలికె
నాట్య మాడగ సంధ్యా పినాకపాణి.

భూత భేతాళ గణములు చేతు లెత్తి
తలలు విరబోసి మృత్యు నృత్యాళులు సేసె;
వల్లకాటికి యాత్రకు వెళ్లుచున్న
యముని కాసర మగ్నిలో యములు తొల్వె.

శివుని ఫాలాన వెను కారుచిచ్చు లేచి
గగన కబరీ భరమ్మును కప్పుకొనియె;
చెంగు చెంగున నెగయు సారంగ మొకడు
శివ శిరచ్చేంద్ర కేదార సీమ దోచె.

సగము దేహాన పర్వతస్వామి పుత్రి
కా లలామము మంగళాంగముల దీర్చ
సగము దేహాన విషనాగ భుగభుగముల
నాకు కనిపించె సంధ్యా పినాకపాణి.

పర్వతాగ్ర శిఖా పరివాహ దాహ
మర్ణవమున చేరునంత వరకె
ప్రణయి జనతా వియోగ తాపమ్ము లెల్ల
నవనవోపగూహనమ్ము వరకె.

బాల చంద్రరేఖ కాలిగోరై తోప
గౌరిపాదాల తల వంచగలిగినాడు
పంచ బాణ బాణ వంచనా లక్షిత
కాల భైరవస్వామి, నాట్యాలరాజు.

సాగిల దీసి రాళ్ళ నొక
జాలుగ వాగుగ తోగులాగునన్
లాగెద వెట్టు లన్న నటు
లన్ : ప్రియురాలి పయిటలో అజం
తా గుహలోని స్వప్నములు
దాపిన నీ ఉలిమక్కు లోపలన్
దాగుడు మూతలాడ కవి
తా లలితాంగి రహోవిహారముల్.

రాలు మలంతు వీ వని వ
రాలను కుప్పలు వోసి రాణివా
సాలకు గొంచుబోయి ఒక
చక్కని జాణను చెక్కుమంచు ర
త్నాల నొసంగినారు నర
నాథులు ; లే జవరాలిమోవి స్తం
భాలకు చెక్కినావు ; ఉలి
పన్నుల నొక్కులు తాకనట్లుగా.

నీ ఉలి చూచి ప్రస్తరము
నీరయి పారును ; వెన్నముద్దపై
చేయిడి యొత్తినట్టుల ; ని
శీధములం దభిసారికా పదా
బ్జాయత రాగరంజిత న
వారుణ కంటకపాళి గూర్చి నే
గేయము వ్రాసినట్లు ; విలి
ఖితువు లోతగు భావముల్ శిలన్.

నిను గని కొండ లన్ని రమ
ణీ కుచపాళికలై, కపోల మో
హన ఫలకమ్ములై, భ్రుకుటి
లై కుటిలాలక జాలమై, సురాం
గన లయి రూపు దిద్దికొన
గా ఉలితో అమృతమ్ము చల్లి జీ
వనములు పోసి పోయెదవు ;
బ్రహ్మవు శిల్పికులావతంసమా !

చెక్కిన రాతిలో—మధుర
సీమవు బొమ్మ విపంచికా రవం
బుక్కి నరాలలో పులకు
లొత్తిన రీతి ధ్వనించునంట ! ఏ
లెక్కలతో ఉలిన్ కడిపి
'రిం' గను చక్కనిమ్రోత రాతిలో
గుక్కితి వయ్య ! శిల్పి కుల
కుంజర ! పుంజిత బ్రహ్మతేజమా !

సుత్తెల మోక్షితో అలసి
చొక్కిన కొండల పిండు లెల్ల నో
రెత్తి నినాద మిచ్చినవి
" ఈ పెటువంటి మనోజ్ఞ గూపకం
బెత్తు మటన్న నెత్తెదము ;
ఎదుల కీర్తుల మట్టి మట్టిగా
మొత్తెద వోయి శిల్పి కుల
భూషణ ! శైల శిలా ప్రవేషణా !

మహా లేఖిని

పద్దెము వ్రాయుచున్ వెనుక
పైపెపుకు చూడకు లేఖినీ ! మహా
పద్ధిశ దాపురించును, గ
బా గబ గుంజుము వేన వేలుగా
పద్దెము ; లర్థవాదముల
పైపై కను లుంచకుమా ! పదావళుల్
ముద్దులు గార్చుచున్ కనుల
ముందర తాండవ మాచరించెడిన్.

త్వరపడు ! భావ సాగరము
బాహువు లెత్తుక నీ శిరస్సుపై
పొరలుచు వచ్చుచున్నది, క
వుంగిలిలో కవితాకుమారి సం
బరపడి నవ్వుచున్నది ; గ
బా గబ కూర్చుము పద్యరాశి; అ
ర్థ రహితమంచు పల్కెడి క
ళా రహితున్ పడద్రోసి సాగుమా !

కొండలనుండి జారు నొక
కోమల శైవలినీ ప్రవాహమున్
బండలతోడ కాలువలు
వైచెడిదాక స్రవించ కన్న కూ
ర్చుండునె ? మాధు బిందువుల
నొల్కు మధూక సుమాల నోర్గ్గకున్
నిండుగ లొట్లు కట్టెదము
నేలకు జారకు మన్న ఆగునే ?

నాదొక వెట్టి : ప్రొద్దుగుడున
నాడును వీడును అమ్మికొన్న ఊ
న్మాదివలెన్ కవిత్వమున
నా సకలమ్మును గోలుపోయి రా
త్రీ దివముల్ రచించితిని
తీయని కావ్య రస ప్రపంచముల్ ;
వేదన యేదియో కలత
వెట్టును గుండియ నెందుచేతనో ?

అగ్నిధార

కొండలు కొండలే అవని
కోసల భగ్నన మండిపోవ నా
గుండెలు గుండెలే అరుణ
గోళములై ప్రళయాగ్నిమాలలై
మండుట చోద్యమా ? మధుర
మంజుల మామక లేఖనీ ముఖం

బెండకు మండిపోయి రచి
యించును గ్రీష్మ మహా ప్రబంధముల్.

నా కరినీ ముఖాంతరము
నన్ నవలీల విశాల నీరదా
నీకము వచ్చి డాగి దయ
నీయముగా విలపింపగా ఆసం

ఖ్యాకముగా మదీయ ఖటి
కా లుఠితస్ఫుట పద్యజాలముల్
వాఁలు వాకలై ఆలుగు
వారును గుండెలు పొంగి పోవగా.

సందేలలో, తమో నిబీడ
కాలలలో శివనాట్య మాడి నా
అందెల మోక్షితతో బ్రితుకు
నంతయు నందడిచేసి ప్రేయసీ
సుందర మందహాస పరి
శోభిత మామక మానసాంతరం
బందు రచించు నీరవ ని
రంత నికా నిబిడాంధ కావ్యముల్.

పది కావ్యమ్మాలపాటు ప్రేమమయ ది
వ్య స్వాంతగీతాలు వాగి
నెద; కాంతాధర కంపిత ప్రవచన
శ్రీలే ఉటంకించెదన్ :
పదియార్వన్నెల చందమామ కను స
న్నన్ చుక్క చెక్కిళ్ళపై
వెదజల్లించెద మామకీన కవితా
పీయూష ధారావళుల్.

త్రిపాఠమయీ!

ఊర్వశీ స్నిగ్ధ సౌందర్య ముబికి వచ్చి
మొగము చిటిలించి వణకెడు మోవినుంచి

అవ్యాత పాత్రిక భయమున నంటిపట్టి
త్రాచెడేల! ప్రేమమ్మును దాచెడేల!

తలపు కలదు; ఆ తలంపులో వలపు కలదు;
దానితో యీవనంపు తొందరయు కలదు;
తొందరకు తోడు నేను నీ ముందు కలను:
దాచెడేల! ప్రేమమ్మును దాచెడేల!

ప్రాణమే లేని పాషాణ ప్రతిమ లైన
ప్రేమ నెరుగనివారు దూరెవరో నిన్ను!
వెకిలిగా, నిన్ను చూచి, నవ్వుకొనువారో!
వెరచి వారికి, నిను దాచి పెట్టెడేల!

చాటు చాటుగనే కన్ను గీటుదేల!
సహజమగు ప్రేమ, లేనట్లు చాటెదేల!

నీవు వేదల రక్తమ్ము ద్రావ లేదు;
నీవు హింసాక్రతువు లేవి నెరపలేదు;
ఏల పశ్చాత్తపించెద వీటుల? నిండు
చెమటలో స్నానమాడెదు చింత కోడ?

మందిరాంతక పూజా సమాధిపరులు,
రమ్య శుద్ధాంత కాంతా విరాజమానులనుగమింపని రీతి నీయందు కలదు,
ఏల అరచేతిలో మోము వాలిచెదవు?

వన్నె బెట్టగ చిరుసిగ్గు చిన్నె కలదు,
గాయమును మాన్ప హృదయాన, కరుణ కలదు;

పాడుకొన పేర్మిగీతాలు గూడ కలవు
పెదవి పరదాలలో వాని నదిమె దేల ?
దాచెదేల! పేర్మిమ్మును దాచెదేల !

రమ్మ! జాగుసేయుగ సమయమ్ము లేదు!
మహిని కల వెన్నొ; ఒక్క ప్రేమమ్మె కాదు!
ఆత్మవిశ్రాంతి కిది యొక ఆశ్రయమ్ము
భయము భయమున తెరతీసి వచ్చెదేల?
దాచెదేల! ప్రేమమ్మును దాచెదేల ?

[ఒక ఉరుమూగేయ్యానికి అనుస్మృతి]

ప్రభూ!

నా బంధమ్ములు విచ్చిపోయినవి ; చిం
తాకంత సంతాపచిం
తా బాంధవ్యము నాకు లేదు ; ఋణ సా
తం బెత్తి చెల్లించితిన్ :
నే బోరాని ప్రదేశమం చొకటి లే
నే లేదు : రక్తాబ్జ మా
లాబద్ధాభ్యుదయోత్సవ ప్రథమ సం
ధ్యా వీథులన్ బోయెదన్.

*

అంతయు ఇంతో నీపలుకు
లర్థ మగున్ ; నిను గూర్చి కూయు వే
దాంతుల కూత మొక్కటియు
నర్థము కావు ; గ్రహించినాడ వో
మాంతర తారకా మధుర
హాసములో ధ్వని ; చెట్టుచేమలన్
గంతులు వేయు మూగి నుడి
కారము - తీరని విశ్రమింపులన్.

[రవీంద్రుడు]

రా ర మ్ము!

మనసు క్రోధాన బండవారినపు డెల్ల
కనికరపు వాన జల్లుతో కడలి రమ్మ్మ!
స్వాంతమందు కారుణ్యంబు సడలు నెడల
అమరగానముతోడ నన్నరసి పొమ్మ్మ!

దేశ సేవా మహా మోహు దీక్ష లోన
అలసి, సొలసి; అశాంతితో కలత జెంది
పెను చిరాకున, గాభరా గొనెడువేళ
రమ్మ్మ విశ్రాంతితోడ, శాంతమ్మ్మతోడ!

ముగుద బిచ్చపుబెన ఇల్లు మూతవైచి
ముసుగు సవరించి మూలన మూల్గుసపుడు
నా మహారాజ! రాజమూనప్రభావ!
తలుపులు తొలంగదోసి తొందరగ రమ్మ్మ!

కోరికలు నా మనస్సును గ్రుడ్డిజేసి
దుమ్మ్మ పైబోసి నేలకు గ్రోయువపుడు
నా ప్రణయమూర్తి! అబువాహ ప్రకీర్తి!!
మెరపుతోడ, ఉరుముతోడ, తరలి రమ్మ్మ!

[రవీంద్రుడు]

శ్రీమతి

[రవీంద్రుని " Fruit Gathering " నుండి అనువాదము.]

వచ్చ బంగారు వెలుగులు పరచి పరచి
శారద దివాంతలక్ష్మి ముచ్చటు సేయ
బుద్ధ భగవాను నాలయమున జనంబు
సభయ పూజాంజలు లొసంగు సమయమునయ్యె.

బిందుసార మహారాజు పెద్దకాల
మవని పాలించి దివి కేగి నంతనుండి
రాజ మహిళలు పోవరు రోజు రోజు
బుద్ధమూర్తికి మలుసుజ పూజ సేయ.

ఆలయమునందు దివ్వె వెలు
గంటుట తప్పనె బిందుసార భూ
పాల కుమారు డప్పటి నృ
పాలుడు ; బౌద్ధ మహాప్రబంధమున్

కాలిచివైచె ; నెత్తటిక
లమ్మిన పైత్యక శ్వాసనాళిన్
వాలుపు గీతలన్ కరకు
వారిన చేతల కొట్టివైచెనున్.

మానసమందు భక్తి ఘన
మై తగ పుణ్యానదీ జలమ్ములన్
స్నానము చేసి రాణి షరి
చారిక 'శ్రీమతి' ఫుల్లమల్లికా
సూన మనోజ్ఞమాలికలు
చుక్కలవోని ప్రదీప కోరక
శ్రేణులు పైడి పళ్ళెమున
జేర్చి రాణిని చూడ వచ్చెనున్.

" బుద్ధ దేవాలయమునకు పూజ సేయ
పోవువారికి మరణశిక్షా విధంబు
విన్నవి రాజాజ్ఞ యిది" యని వినిచె, మేను
జలదరింపగ శ్రీమతీ సతికి రాణి.

రాణికి నమస్సు చేసి పారాణ చెడని
కొత్త పెండ్లికూతురు రాచకొమరు భార్య
'అమిత' యుండెడి సౌధాన కరుగుదెంచె
శ్రీమతి, ప్రబుద్ధ భక్తిమచ్ఛీమతి యయి.

తొడపయి జాళువా మెరుగు
తొనెక్కిడి అద్దము నుంచి, చొక్కిపున్
ముడి విడచిచి పాషటను
ముక్కుకు నూటిగ తీసి కస్తూరి
తిలకము భాగ్య చిహ్న మటు
దిద్ది మొగమ్మున, నవ్వుచున్న అ
ప్పుడు 'చమితా లతాంగి' భయ
పడ్డది శ్రీమతి జూచి నంతనే.

"కత్తి మెడపైకి తెచ్చితి కాదె! ఏమి
ఈ భయంకర బుద్ధ పూజా భరంబు!"
అను చమితభీతి 'అమిత' వాకొనుట చూచి
శ్రీమతి చనె భుక్తాకుమారికను చూడ.

కిటికి చెంత దినాంత శాంత రవి రుక్
కిర్మీర కాంతిన్ పుటం
బుట శృంగారపు కావ్యమున్ చదువునున్
మోహావమగ్నాంతరో
త్కట తాపోచ్ఛ్వాసనమ్మాలన్ జెలగు శు
క్లాదేవి భీతిల్లి వా
కిట పూజాత్తర శ్రీమతిన్ గనుటనే,
కేల్జార్చి కావ్యమ్మునున్,

"ఓసి! ఇది యేమె? యూవనాభ్యుదయమైన
నీ వయసు మిత్తి కాపూతి కావలసెనే?"
అనుచు శుక్లాక్షుమూరిక గొణగుట విని
విసిగి శ్రీమతి రాణుల విడచి పోయె.

"రాజమహిళాలలామలు, పూజ సేయ
మోజు కలదేని లెండు, నోమ్ముకొని రండు
బౌద్ధ దేవాలయమునకు వచ్చి పొండు"
అనుచు శ్రీమతి యెలుగెత్తి అరచుచేగె:

కొందరు నవ్వినారు గృహ
కడ్యములపై పయనుండి తొంగుచన్
కొందరు గేలి చప్పటలు
కొట్టుచు మూసిరి తేల్పు రెక్కలన్ ;
చందనమున్ సువస్త్రములను
చక్కని చుక్కలవోని దీపిక్
తొందర సేయ ఆలయము
త్రోవన శ్రీమతి పోవ సాగినన్.

రాజ శుద్ధాంత గోపు రాగ్రాన అపర
భాస్కరుని తుది కిరణమ్ము వాడిపోయె ;
వాడ వాడల నీడలు ప్రాకి పోయె ;
అపర సంధ్యా మహోపూజ కయ్యె సమయ
మనగ జాగంట మొగ్గిగ శివాలయాన :

*

సమసె కోలాహలమ్ము నిశ్శబ్దమందు.

*

శారద రాత్రి నిమ్న ప్రాంత
సన్నిభమై కనుపట్టె; వెల్లులన్
తారలు తేరి చూచె విను
చారుల ; బుద్ధ నికేతనమ్మునన్
బారులు దీరి దివ్వె లగు
పట్టును చీకటిలోన ; రాజ్భటుల్
పాపుచు పోయి రుక్మ కర
వాలము లొక్కతరిన్ తళుక్కనన్.

"మృతికి జడియనిదాన వెవ్వతెవె నీవు ?"
అని ఆరచినారు భటులు—తీయని స్వనంబు
"శ్రీమతిని, బుద్ధదేవాప్తికా మృత్కాంత
రాత్మ దీపికాకూజనము" ననుచు వినిచె.

*

యెర్రనారెను శ్రీమతీ హృదయ రుధిర
సిక్త ధవళస్ఫటిక శిలాసీమ : మలిగి
పోయె నిశ్శబ్ద తారకాచ్ఛాయలందు
దివ్య బుద్ధాంత్య పూజా ప్రదీప కళిక.

క్షమామూర్తి!

హిమగిరి శిఖాముఖాన వెల్గించినావు
దివ్య దీపాంకురము ; దేశ దేశములకు
యుగ యుగమ్ముల చీకటు లుడిగివోవ
గుండెలోనుండి నెత్తురుల్ పిండి పోసి.

నలుబది కోట్ల భారత జ
నమ్ముల వందలమేండ్ల బంధన
మ్ములు సడలించినావు, జయ
మల్ గొనినావు, త్రివర్ణకాంతులక్
తళతళ లాడు భారత ప
తాకము నాకము తాకునంత యె
త్తుల కెగయించినావు; పగ
తుర్ కొనియాడగ పెంచినాడవున్.

మతముల గ్రుడ్డులాటలను
మాన్పు ప్రతిజ్ఞలతో ప్రజా సమై
క్యతకయి ప్రాణ మొడ్డిన మ
హాత్ముడ వీవు ; భవిష్యకాల సం
తతు లఖిల ప్రపంచ జన
తా నయనాంచలవీధి నీ మహా
న్నత దరహాసమూర్తి పయ
ని మ్మొనరింప దృశించ జాలరే !

కాలసవిత్రి వందల యు
గమ్ముల భీషణ గర్భవేదన
జ్వాలలలో సుఖప్రసవ
సాఖ్యము నందెను నీవు భూమిపై

కా లిడగానె – భారత జ
గజ్జననీ నయనాల నెత్తురుల్
జాలయఃపారె నీవు దివి
షత్పుర మార్గములందు కాలిడన్.

పల్లెల గొల్లవాడవయి
పాలు భుజింతువు; భోతిగుడ్డ మో
కాళ్ళను దాటనీయ, వొక
కట్టిను చేతికి నూత జేసి డొ
ళ్ళాళ్ళకు శాంతికుంభము శి
రోపరిభాగమునే అహింసయన్
చల్లల నమ్మబోయెదవు,
స్వామి! నరాకృతి సత్యదైవమా!

నీల నీలాకాశ ఫాలభాగమునుండి
రవిబింబ కుంకుమచ్ఛవులు రాలె
భూదేవతా రమ్య పాద మంజీర ని
జా గుంజనమ్ము లశ్రావ్య ఘయ్యె
స్వాతంత్ర్యకన్య నవన్నవ వైవాహ
వేదిపై వైధవ్య నాద మలరె
లోకకంటక జనానీక ఘూక వికార
హేళనధ్వనులు విన్పింపసాగె

చేతులారగ సీవు పెంచిన స్వతంత్ర
నాగవల్లికయే విషనాగ మయ్యె
నీ గళము చుట్టి ప్రాణాలు లాగివేసె ;
భారతీయుల గౌరవ ప్రతిభ మాసె.

వంట పొలాలలోన తెల
వారులు నిద్దుర కాచి వేకువన్
ఇంటికి వచిచె చద్ది మెతు
కెంగిలి చేసియు చేయకో పసుల్
వెంటబడంగ కాననము .
వీధుల బోయెడి కావుబిడ్డ ! నీ
వంటి స్వయంప్రపోషణ వి
భావము రాజుల కబ్బజాలునే !

ఎన్ని పుణ్యాలు చేసి జన్మించినావో !
ఈ ధరాభామినీ మధురాధరాన
అమృత మొలికించినావు నీ హలముతోడ
హాలికా ! వేనవేల దండాలు నీకు.

కాలపు కంటిలో...

కాలపు కంటిలో కరకు
కత్తులు గ్రుచ్చి, మెరుంగు నెత్తురుల్
కాలువ కట్టి తెచ్చి, ధన
కాళికకున్ బలి యిచ్చి, యెన్ని కా
లాలు వచ్చిన్నా లంచెదరు
రా ? నిరుపేదల బూది మోమునన్
దాలిచి భక్తియుక్తుల స
దాశివు నేన్ బులిపించ నెంచుచున్ ?

కిరణాగ్రము

ఎందుకు పాడినావు పుల
కింపని నా హృదయంపుటంగణం
బందున వేణుగీతములు ?
హారతు లెఱ్ఱదుల కెత్తినావు ? నీ
డెందమె కిప్పురంపు పొగ
లేపి దిశావలయాంతరాళలోని దు
ర్గంధము వాపుచుండ ? కవి
రాజ ! దరిద్రిశాచినీ ప్రభో !

ఈ చీకట్లను దాటి దాటి యెవడో
యే మో ! పరిభాండముల్
ప్రాచీ ప్రాంగణమందు చానుపులు చ
ల్లన్ తెచ్చుచున్నాడు : తా

రా చౌర్య మొనరించినాడు : రజత
ప్రాకారముల్ కూల్చి నా
లో చొక్కపు పసిండి సౌధముల బా
రుల్ తీర్చ నున్నాడు రా !

బడబరిన నీళ్లు కూర్చుండి కదల
వీ హిమాచల శిఖర సందోహ ముదు ;
నీల శిలల ప్రాకారంపు నెల్రెలందు
నుండి బాలార్క కిరణమ్ము లురికి రావా ?

అస్తమయంలో

నేను పడమరలోకి చూస్తాను—రోజు
కుంగిపోతున్న సూర్యుని గుండెలోని
వెలుతురులు తాగి, చీకటికలలు లాగి
రాత్రి సౌంతము సిద్ధపరచుకొను—రోజు.

ఈ నిశా ప్రాంగణాన అర్ధించినారు
పాడు నెత్తురు రంగు, దేవతల స్త్రీలు;
వాళ్ళ కను కోసలందు నీవాళ్ళు లెక్క
వెళ్ళిపోతాడు సూరీడు, పిల్లవాడు.

ఒకటి తరువాత నొక దినమ్ము కదలాడి
ఓడి పోతోంది నాయుంచు: పాడువడిన
పాత కాలము, రానున్న లేత కాల
మునకు నెత్తురు రంగు చందనము రాయు.

పూట పూటకు బుక్కెడు కూటికోరకు
పాటుపడు పేదవాని ఆరాటమందు
రాజభవనాలు , మున్నఛరాజ రాజ
చారు శృంగారకథలు, కంగారు పెడుఁ.

నేను వ్రాసిన మాత్రాన వాన కారు
రాక పోదు తుఫానులు తేకపోవు;
నేను గాయని మాత్రాన కానరాక
పోదు అస్తమయాన సూర్యోదయమ్ము.

నెత్తురులు పోసి ప్రాణాలు నింపవచ్చు
నెత్తురులు పిండి అసువు పో నూత్నవచ్చు
లయ మహా హేమామ వీతిహోత్రమ్మునందు
సృష్టి సుందరదేవి కన్పింప వచ్చు.

పిల్లవి జ్ఞాపకాలు

మాపు సొంతము కుట్టిన మంచులోన
దేవు సొంతము మంటలు రేగుచుంట!
కప్పుకొన దుప్పటే లేని కవి కలాన
గప్పు మని నిప్పుమంటలు క్రమ్మినంట!

ఏ మహామహుడో ప్రజాహితము కోరి
మున్ను చనిపోయెనో; నాతని మూర్తి చూపి
మా ప్రజల ఆకళులు మాన్పుమాట కల్ల;
మంచులో అగ్నిశిఖ మాయు మణగబోను.

ఎవ డెరుగు పరిణామమే ఈ జగత్తు
ప్రాణ మని ? ఎవ్వ డెరుగు నిప్రాణ మైన
పాతకాలంపు రాతి స్తంభాల నీడ
కోటి రాచరికాలు దిక్కు దెస లేవ్ర ?

నా చివులలోన రుధిర వీణా కఠోర
ఘోర ఝంకార మేల డాగుకొన జూచె
నో ! నిశా హిమానీ తరుణీ నితంబ
లంబివేణిక నగ్నిపుష్పంబు లేలనో !

ఉస్సురనెదవు?

ఓసి కూలిదానా! అరుణోదయాన
మంటి తట్టి నెత్తిన బెట్టి మరుగులేని
యెత్తి కొమ్మను పొంగించి యొండుకోడకు
ఉస్సురనెదవు? అకాశ ముసికిపోవ.

అంబర చుంబి సౌధముల
కాయువు పోగొడి నీ శ్రమ ప్రభా
వంబు నెరుంగలేని ధన
వంతుల బంగరు పళ్ళేరాలలో
ంబలి పోసి త్రావు సమ
యంబులు డగ్గరె లెమ్మ! నీ నవా
స్యంబున రుద్రనేత్ర వీల
యాగ్నుల కుంకుమబొట్టు నెట్టునా!

వ్రాసిన్వాసి పొత్తములను మూసి నా క
లమ్మలో సిరా యిగిసి, గక్తమ్ము పోసి
అపణ తరుణాక్షరాల పద్యాలు చేసి
ఆకలికి మాడిపోవెడి నీకొడుకు నిచ్చి.

మళ్ళించు రథము

ఓ నిరుపాధిజీవి ! ఎవు
డో నశియించెనురా ప్రశాంతి: ఈ
శానుని కంటిలో దశది
శల్ మసి యైనవి, నీ తుధార్ద్ర
ర్భన దవానలమ్ము ఒడ
బానల మగ్గల మయ్యె; నెన్నినా
ళ్ళి నరకాన క్రుంగెదవు,
లెమ్ము, సమాజము మార్చివేయుగా.

ఈ సమాజాన దోపిడికే నివాస,
మిందు నీ కేమి లేదు; సహింపరాని
వేదనయె కాని వేరు కన్పింపబోదు.
లే, చివాలున లేచి మళ్ళించు రథము.

ఈ ఉర్విభాగ్యంలో బ్రతుకు
లీల్లి శవాలయి ప్రేలదుండె ; ఏ
దో ఒక బొందలోన పడ
నున్నది ఈ జగదీరధమ్మ్రి ; లె
మ్మా ! ఆపు సెక్కి వచ్చు కటి
లాధ్వము లందున నుండి త్రిప్పి వా
ర్ధేయ పథాలలోన కవ
లింపుము లోక రధోరు చక్రముల్.

నీ నిరుపేద గుండె కరు
ణించి ఘృణించి యుగాలనుండి ల
క్ష్మీనిలయాలలోన నివ
సించు కుబేరుల కెగ్గు సేయగా
బూనగ లేదు, నీ బ్రతుకు
మాల్లులు పీల్చినగూడ సూత కో
పానకు తావొసంగదు, కృ
పామతి ! యెంతటి ఓర్పు కాదవో !

నీవే లోకమునిండ నిండితివి కా
నీ, ఈ ప్రభుత్వాలు నీ
న్నే వంచిప బలాలు కూర్చుకొనుచు
డెన్; భగ్నచేసి, తుపా
కి వర్షించెడి ఉప్పుగుండ్లను భవ ద
గ్ని స్ఫార నేత్రాలలో
త్రోవల్ చేసుక సాగలేక పరుపె
త్తున్ పెనుకకున్ పెనుకకున్.

నీ నయనాగ్ర శీతల ధు
నీ పరివాహము భీకరాస్త్ర ళ
స్త్రీనల కీలలన్ గుటుకు
మన్నది; తిన్నగ మింగివేసి నీ
లోనన దాచుకొన్నది; దెమ్ము
డీ శివనేత్రము లాగ పిచ్చి లా
కాన లయాగ్ని కీలికలు
కప్పునురా! వినరా! కృష్ణోదరా!

అగ్నిధార

ఇందుపుర దుర్గం

[నిజామాబాదు సెంట్రల్ జైలు]

ఇది చరితాత్మకం బయిన
ఏ మహాదాలయమో ! ఇ దే మహా
కదనము కోసమై మలచి
కట్టిన దుర్గమొ ! భారతీయు సం
పదలను కొల్లగొట్టిన న
వాబుల గూబలు గుఁయ్యనన్, బదా
బద లయి పోన్ మరాటి భట
వర్గము లొత్తిన శంఖపుంఖమో !

ఇచట శివాజి వాబి యొస
రించిన హేషలు నేటికిన్ గుహా
నిచయములందు గాలి పయి
నించుటలో వినిపించు ; వేదని

ర్స్వచనము చేసినారలు, ధీ
రాసురవర్గము రాఘవాలయ
ప్రచుర తరాంగణమ్ములవి
పంచిక ప్రోసిరి సామగానమున్.

నశియించెన్ రఘునాథధౌరిని దివా
ణమ్ములో ; మహారాష్ట్రి వీ
రశివాజీ గురు రామదాస రసనా
గవ్యగ్ర మంత్రౌఘములో ;
నశియించెన్ రఘురాము జీవళము లీ
నా డీనిభాం రాక్షసీ
నిశితాసిన్ బడి బండిఖాన యయి క
స్పించెన్ వికారమ్ములా.

ఒక కాలమ్మున ఋద్ధి జీవళము ; మే
రొక్కఁడు దుర్గంబు ; నే
డకటా! జైలయి కానుపించెను ; భవి
ష్యత్కాలమం దెట్టి రూ

పకమున్ దాల్చునో ! కాలచక్రగమన
స్వాభావికావర్తక
ల్పకమై దేవళ మాను దుర్గమగు నీ
బందీలె పాలింపగన్.

ఇట మరాటీ జోదు పట పట కొరికిన
పండ్లలో గొలుకొండ గుండ్లు నలిగె ;
ఇట మరాటీ జోదు చిటిక వేయుటలోనె
ఔరంగజేబు కంగారు పడెను ;
ఇట మరాటీ జోదు కటి బిగించుటలోనె
గగన భూ మార్గాలు కట్టువడియె ;
ఇట మరాటీ జోదు గుటక మ్రింగుటలోనె
తురక భూపతుల నెత్తురులు తరిగె

ఇట మరాటీలు స్వాతంత్ర్య పటహములను
మ్రోసినారలు ; రాజ్యాలు చేసినారు
ఇట స్వతంత్ర్య పతాకాల నెత్తినారు ;
కత్తి మొనలో దురాత్ముల మొత్తినారు.

ఢిల్లీలో భరతాంబ చేతులకు బే
డీల్ వేసి బంధించి లాల్
ఖిల్లా పై విషదంష్ట్రిబోల్ శిక కళ్ల్
గీలించు జండా పటం
బల్లాడ ప్రభుత్వమున్ జరుపు నా
డౌరంగజీబుండు నీ
ఖిల్లామీది శివాజికేతనము లా
గింపగ లేడయ్యో బో.

ఆల వింధ్యాచల సీమలన్ రణము సే
యన్ బోయియున్నట్టి వీ
రుల గుర్తిమ్మాలు దప్పి దీర్ఘటకు రా
త్రుల్ రాత్రులే వచ్చి జీ
నుల తోనే రఘునాధసాగరమునన్
తోయమ్మాలన్ ద్రావి పి
ట్టుల వోలెన్ రణమందు దూకెను, మరా
టూ గుర్తిముల్ గుర్తములో.

ఆత డొక బ్రహ్మచారి, పర
మాత్మకు నాత్మకు నైక్యతా విమో
గతలను గూర్చి చర్చలకు
కాలము వుచ్చెడివాడు ; భారతీ
యుత కపకారమున్ జరుగు
నప్పుడు ఖడ్గము బూని ప్రేచ్ఛులన్
మెతిపె మహోమహుం డతని
నే రఘునాథు డటండు లోకులున్.

ఆమితోత్సాహమునన్ పురాతన చరి
త్రాంకమ్ములన్ జూడ ప
శ్చిమ చాళుక్య మహోంధ్రతేజము వికా
సించెన్ ప్రభాతారుణా
ర్యమ దివ్యద్యుతివోలె : ఇందుపుర దు
ర్గద్వార తీరాల ఆం
ధ్ర మహారాష్ట్ర నృపాలు రెత్తి రసిధా
రాపూర మిచ్చోటనే.

వీరాంధ్రులా!

పటు బాహాబలులైన ఆంధ్రుల గత
ప్రాశస్త్యముల్ వల్లె వే
యుటలో కొన్ని తరాలు దాటినవి ; పూ
ర్వోదంతముల్ నేటి సం
కటముల్ తీర్పవుగాక, నాటి జ్వలితాం
గారమ్ము లీనాటి కిం
పటిలో బూడిద కప్పుకొన్నవి, రగు
ల్పున్ లెమ్ము వీరాంధ్రుడా!

ముక్కలు ముక్కలై చెదరి
పోయెనురా! మనజాతి ; హూణభూ
భుక్కుల రాజనీతికి క
వుంగిళ్ళు లొడ్డిన 'రాజు' చేతిలో
చిక్కెను కోటిమంది నివ
సించెడి బంగరు తెల్గునేల నే;
డక్కడ తెల్గుటంగనల
ప్రాణము, మానము దక్కకుండెడిన్.

(౭౫) అగ్నిధార

నాటి మహాంధ్రరాట్ కరక్

నత్ కరవాల కరాళధార ఈ
నాటికి తెల్లువాని నయ
నమ్మల తిళ్ళ్కలు వెట్టుచున్న దా
రాటము జెందుచున్నది, ప
రాజితమైన తెలుంగునేల పో

రాటమునందు. గెల్చికొని
పాశ్చిజ్య మహావిభవమ్మ్ల లండగన్.

ఎత్తిన కత్తి డింపక జ
యోందిర నందిన పూర్వ్ లాంధ్రరా
హుత్తుల నెత్తురుల్ మసలు
చున్నవి తెల్గులగుండెలన్; పరా
యత్త మహాంధ్రి సంపద స్వ
య మ్మొనరింపగ పోరు సల్పగా
పత్తురు స్త్రీలు సైతము, కృ
పాణము లెత్తి జయింత్రు శత్రులన్.

తుంగభద్రానదీ భంగమ్ము లిరువాగు
లొరసి పారుచు రుచు లరయునప్పుడు,
కృష్ణవేణీ తరంగిణి నాలుకలు సాచి
ఇరుకెరంకుల 'మజా' లరయునప్రుడు,
గోదావరీ వీచికా దివ్యహస్తాలు
దరుల రెండిట మన్ను తరచునప్రుడు,
మలయాచలాధూత మధు సుగంధిలవాత
పోతముల్ తెలగాణ బొరలునప్పుడు,

ఇటు విముక్తాంధ్రభూమి తీ పెక్కుచుండ
అటు విషాక్తాంధ్రసీమ చేదై జ్వలించు ;
ఇటు తెలుగుజాణ ముక్త సాహిత్య మూన
అటు తెలంగాణ దాస్య సంకటములోన !

భారతమాత ఈ తెలుగు
పాపని బొజ్జన దాచి కాచిదు
ద్వార మహోగ్రదాస్య విష
బాధలు తొను భరించి నే డిదే
స్వైరత నందగా, తెలుగు
పాపడు వీడు స్వమాతృ భారతీ
స్మారపతాక చేత గొన
వెల్లదె ఈ తెలగాణ భూములన్.

'మూసీ' తటము

అచట ప్రాక్పశ్చిమాకాశ మావలించి
నెత్తురులు కమ్ముకొన్నది ; పుత్తుకలకు
కత్తులను కట్టి ఊరేగు కాలరాణి
మాన భంగాల జండాలతో నడించె.

అచట, పాపము, దారిద్ర్య మావరించి
తెలుగు దేశాన నెత్తురుల్ చిలికి వేసె
మత పిశాచము వేదల కుతుక నమిలి
ఉమ్మి వేసెను పిప్పి, లోకమ్మ్మిమోద.

నా తెలంగాణ కోటి రతనాల వీణ
తీవియలు తెగి, విరిగి నడించకుండె
నా తెలుగుజాణ ప్రాణ మానాలు దోచి
ఈ నిజాము పిశాచి కన్నీరు చేసె.

అగ్నిధార

మా నరాల నెత్తురు ప్రవాహాన కలిసి
"ముస్సి"లో పారినది ; బుద్ధమూర్తివోలె
మా స్థిరీ భూత భావసమాధి వృక్ష
మల్లె నిలిచిన దీనాటికైనగాని.

గెలిచినది గడ్డిపోచ ; ముక్కలయిపోయి
మన్ను కరచెను గొడ్డలి ; కన్నులోని
వేడి ఆశ్రువు గెలిచెను ; వాడికత్తి
ఓడిపోయెను ; 'ముస్సి' పారాడిపోయె.

సాహితీ మేఘాలు

ఉత్తరభాగం

30

అంతర్వాదము

నా గీతావళి ఎంత దూరము ప్రయా
ణం బౌనో : అందాక ఈ
భూగోళమ్మున అగ్గిపెట్టెదను ; ని
ప్పుల్ పోసి హేయుంత భా
మా గాంధర్వ వివాహ మాడెదను : దో
మణిష్ణ గోళిమ్మునై
ప్రాగాకాశ నవారణాస్ర జలధా
రల్ చల్లి చల్లార్చెదన్.

వీణీయ తీగపై, పదును
పెట్టిన నా కరవాలధారత్తో
గానము నాలపింతు : కవి
కంఠము నత్తరణం బౌనర్చి ప్ర
ర్థానకు భూమినుండి ర స
గంగలు చిమ్మెద : పీడిత ప్రజా
వాణికి 'మైక్' అమ్మి అభ
వాదులకున్ వినిపింప జేసెదన్.

తీతువ పిట్టనై చని ప
తివ్రత ఇంట అమంగళ ధ్వనుల్
చేతును : కోకిలా గళము
చించి వసంతము దొంగిలించి వ
ర్షా తరుణమ్ములో జలద
రావముతో శ్రుతి మేళవించి చిం
చా తరుశౌంఖికాంతర ని
శ్శాంతమునందున పాట బాడెదన్.

ఆకసములోని చుక్కల నాదరించి
అకలిక్ తోడ్పు డొక్కల నార్చి పిలిచి
తిరుగ బడెదను భూమి బొంగరమునాద
ధగ ధగని మండు లోకబాంధవుని మోద.

ఈ స్మశానవాటి, ఈ నిశ్శైల్యమున్ని
లీ మహాశిశిరము లెన్ని నాళ్లు !
ఈ క్షుధాజ్వరంబు లీ వ్యధాభారంబు
లీ వికారి బ్రతుకు లెన్ని నాళ్లు !!

గదులు గదులయి ఆరలయి ప్రీదిలి చిదికీ
బ్రిదుకు విలువలు నశియించి పాడువడిన
నేటి స్వార్థప్రపంచము నిండ విష్ల
వాగ్నుల తుఫాను లేపి శూన్య మొనరింతు.

హాలహాలమును వడబోసి అమృతధార
తేర్చి త్రాగి త్రేన్చేద : యువతీ కపోల
ఫలకరాగమ్మ్నిపై బాల భానువులను
రంగరించెద ప్రత్యూషారంగమందు.

మానవుల నెత్తురులు త్రాగు మానవులును
దానవులె గాక మానవత్వంబు కలదె ?
దానవుల నంతమొందింప నేను కూడ
రామ కృష్ణావతార ధారణము సేతు.

ప్రాణులను కోట్లు కోట్లుగా వాతగొనెడి
మృత్యువుకు భర్త నేను : బలిష్ఠమైన
నా నరాలతో మృత్యుకన్యకను పిండి
కోట్ల పిల్లల పెట్టించుకొందు నేడు.

భయపడను వానగాలికి, వరదదెబ్బ,
కాకలికి, అగ్నులకు, ప్రతీకారాగ్నికేని;
వెలుగు చీకట్లమధ్య తప్పించుకొనుచు
భండన మొనర్చు దివ్యకోదండి నేను.

కవితా కోపం

పాడను, పాటలు పాడను
వాడను, పదాలు వాడను
వేడను, దేవుళ్ళను
దెయ్యాలను వేడను.

ఓడను, రాజుకు
రారాజుకు
తారారాజుకు
ఓడను.

గోడను, ధనవంతుల
కనక సౌధ
మున కివతల
వణకే నిరుపేదల
అడుసు
గుడిసె గోడను.

నన్ను చూచి ఎందుకో
మిన్నాగులు ఇట్లా
పారాడుతు జీరాడుతు
వస్తుంటాయి ?

నన్ను చూచి ఎందుకో
పున్నాగులు ఇట్లా
తారాడుతు, గోరాడుతు
పూస్తుంటాయి ?

ఇది లోకం
నరలోకం
నరకంలో లోకం నరలోకం.
ఏనాడో తెలుసు నాకు
ఈ నిరీహ

నీరవ నేనుకూడ ఎొక గూండాని
నిస్స్వార్థ గూండానై
నిర్ధన పుండువడిన గుండెలతో
నీచ నీచ మానవునికి మొండివడిన కండలతో
నిలువ నీడ లేదు జగతి మొండివడిన గుండెలతో
లేదు లేదు బిలువ లేదు పుండువడిన కండలతో
రక్తానికి పుండువడిన గుండెలతో
ప్రాణానికి దార్ఢ్యం చేయాలేమో!
శ్రమకూ సార్ధంట్లనై దోయాలేమో!
సౌజన్యానికీ
రచయితకూ ధూర్జటినై
శ్రామికుని మార్క్సిన్ వాయాలేమో! ఈ
రమణీ ధనార్జనా పర
రమణీయ పరపీడాకర
మణీ హృదయానికి నిరుదార
బిలువ లేదు, బిలువ లేదు, నిరంకుశ

నీరస

నిస్తేజ లోకాని

మార్జిన్ వేయా లేమో !

ఫాలనేత్ర విలయాగ్ని

మాలతో

నీలగాత్ర విషనగ్నకీలతో.

నిరుపేదా!

తరతరాల
దరిద్రాల
బరువులతో
పరువెత్తే
నిరుపేదా !
విరుగుతోంది
నీ మెడ—
పెరుగుతోంది
నీ గుండెల్లో
దడ—,

బరువులతో
శిరసు వంచి
పరువెత్తుకొ
బ్రతుకని
బ్రహ్మరాత యని
(గ)

భ్రమ పొంచిన
ధోకా చెందిన
నిరుపేదా !
శ్రమ విలువను
గమనించని
అమాయకుడ
అన్నార్తుడ !

నీ ఘర్మంలో
భర్మం—
స్వేదంలో
ప్రాసాదం—
రక్తంలో
మాక్తికాలు —
వెలిశాయని
తెలియక

అగ్నిధార

ఆకలె లోకముగా వారంతా ప్రభువులు !
శోకమె లోకముగా ఆధవులు !!
మెతుకే ప్రతుకుగా
వెతికే పతితుడ ! నిరుపేదా !
బాట తప్పిన నేను కూడ
పాంథుడ ! నీకోసం
నిన్ను బంధించి ఆకలితో
అంధుణ్ణో చే చచ్చేనా ?
సిందీ లోకం. నా కళాన్ని
నీ పిల్లల రూకలకై
నిల్లాలిని అమ్ముకోచ్చేనా ?
కిల్లీమాదిరి తరతరాల
నమిలే బరువులతో
మిల్లు మ్యాగ్నేట్లు— విసుచుకపడు
నీ వేటి వేటి నిరుపేదా !
నెత్తురుతో నిరీక్షించు
'షవర్ బాత్' దివ్య దివ్య
తీసుకునే భవితవ్యానికి,
భువనైక ప్రభువులు— నిరీక్షించు.

ఆధారం

శ్రమికజాతి

తర తరాల
దరిద్రాల
బరువులతో
కరువులతో
క్రుంగి క్రుంగి
కుమిలి కుమిలి
కష్టాలకు నష్టాలకు
శైదులకూ
కాల్పులకూ
సహనంతో
శాంతంతో
బలి పశువై
తల వాల్చిన
దీన పరా
ధీన జాతి
శ్రమికజాతి

దెబ్బ తిన్న
బెబ్బులివలె
మేలొక్కన్నది
మేలొక్కన్నది.

విశ్వ విపణి
వీధుల్లో
చావు చాల
చవకైనది.
బ్రతుకుకు బ్లాక్
మార్కెట్ ధర.
వ్యాపారులు
ప్రపంచాన్ని
తుంచుకోని
పంచుకోని
పరిపాలి

స్తున్నారు.
శైతు కూలి
ప్రజ లంతా
ధనికుల పా
దాల క్రింద
చీమలవలె
చితికినారు.

శ్రమజీవుల
రక్త ధార
జలం కన్న
పలచ నైంది
పరతంత్రత
దరిద్రత
గిరులలో లె
పెరిగినాయి.
శాంతానికి

సహనానికి
దహనక్రియ
జరిగింది.

చెలియలి క
ట్టలు దాటిన
ప్రళయ కాల
జలధి వోలె
తిరుగుబాటు
పరచుకుంది.

విశ్వరుద్ర
ఫాలంలో
విప్లవాగ్ని
విరిసింది.
పరతంత్ర
పరిజ్ఞానోటి

ప్రళయవృష్టి
కురిసింది.
స్వాతంత్ర్యో
ద్యమ శంఖం
దిగంతాల
మొరిసింది.
పొగులుతున్న
భూగర్భం—
పగులనున్న
జ్వాలాముఖి—
చిచ్చుంటిన
స్నిగ్ధాటవి—
పిడుగు లురలు
పెను మేఘం—

హర గళ గత
హలాహలం
శ్రమికజాతి
కదిలింది
ప్రజాదోహి
వర్గానికి
లయకాళిక
శ్రమికజాతి—
జగద్విప్లవ
వ గళంలో
జయమాలిక
శ్రమికజాతి—
మేలొకన్నది
మేలొకన్నది.

అదుగో!

అదుగో !
అదు గదుగో
ఉదయ దిశా
వదనంలో
కదిలే, మెదిలే
తెల తెల్లని
తళుకులలో—
నిశాంతాన
నశించిన
విశాల తారకామండలం
ప్రశాంత
మృతి
సిత
ద్యుతులు !

*

లోకపు
చీకటి చీరెకు
ఆకాశం
సైకమీది
చిక్కని
చుక్కల పువ్వులు
తళుకు పెట్ట
గలిగేనా ?
జరీ అంచు
మెరిసేనా ?

దిక్కులేని పేదవాళ్ళ
డొక్కలలో
పిక్కటిల్లు ఆకలమంటలో
నరనరాల

పరుగతే
మెరుపు తీగె
లరు గరుగో !

విద్యుద్దీపాల్లో
లండన్, వాషింగ్టన్
నిండు రాజవీధుల్లో
వెండి కరిగిపోస్తున్నై ;
చుక్కలనే
వెక్కిరించివేస్తున్నై.


*

మజ్జిగ
పజ్జొన్నకూడు ; కాకుంటే
సజ్జబువ్వకోసరమై
లజ్జ విడిచి,
చిరిగిన చీరెలతో

మజిగాలు తిరిగే పేదల
ఎంగిలి మెతుకులు
దొంగిలించి
బంగారం
పొంగించిన ధనికుల
మింగాలని
దొంగచాటుగా కాలం
తొంగి చూచె
నదు గదుగో !

*

హిట్లర్, ముసోలినీలు
ఆట్లే ట్రుమన్ల గొంతులతో
ఓట్లడిగి ప్రభువులై
కోట్లాది పేదల ప్రాణాల్తో
చీట్లాడి ;



మాట్లాడితే, బాయ్
నెట్లు చూపి; ఎన్నాళ్ళు!

అంతరాసియా
గొంతు విచ్చి
పంచానన,
పాంచజన్య
గర్జాసిధ్వానం,
చేసిం దదు గదుగో!

విను

అదుగో!

పగ్గాభిమి

పడమటి బొల్లి గద్దలు
పొడిచి పొడిచి తిని విడిచిన
అగ్నిసంస్కారం నోచని
నగ్నశవం పాగ్రిగూభమి.

మతాలతో గతాలతో
చితి రగిల్చి పడి చచ్చే
అన్నాదమ్ముల చల్లని
కన్నతల్లి పాగ్రిగూభమి.

కరువుల తెర చాటున
మరణాంగ నాలింగనంలో
కను మూసిన నిరుపేదల
పగ్రిణయశాల ప్రాగూభమి.

తీగె విడిన దివ్యవీణ
మూగవడిన నాగస్వరం
కడలని వడలని అంతం
కదనపథం పాగ్రిగూభమి.

బూజెక్కిన కీలుబొమ్మ
రాజులపై జాజు బూసి
తాజాగా అమ్మిన అంగడి
బాజారిది ప్రాగూభమి.

లక్షలాది వేదల ప్రాణాల్
అక్షింతలుగా చల్లుకొన్న
లక్షాధికార్ల పాలిటి
లక్ష్మిదేవి ప్రాగూబమి.

ప్రింగడానికో యేమో !
నింగికి పొంగుతూ సముద్రం
తొంగి చూస్తోంది నావైపు
దొంగ, వొస్తోంది నావైపు !

ఆకాశం పాతాళం
ఏకోశం తాకకుండ
ఏకాకినిగా భూమి న్నేను
ప్రాకుతున్నాను అయోమయాన్ని !

గాలి కంటె తేలికగా
తేలిపోతున్నా న్నేను
చాలా బరువున్నా నేను !
"గాలి యీత" యీత్తున్నాను !!

ఖేదం

బరువైన వర్షాకాలం
కురిసిన వర్షాలతోటి
కరువులు దిగి వచ్చినవో !
చెరువులు తెగి విచ్చినవో !

నిరుపేదా !
దరి లేదా
నరకానికి ఈ
నరలోకానికి ?
వ్రణాలకు
రణాలకు
మరణాలకు
మాన ప్రాణ

హరణాలకు
హర్దూ పద్దూ
వ్యందని
కరకు తురక
రాజ్యంలో
నిరుపేదా !

చిరఖేదం
విరమించుక
బ్రతికేమా ?
కడుపు నిండ
గంజినీళ్ళు
గతికేమా ?

(గంర)

అగ్నిధార

సౌఖ్యానికి
సఖ్యానికి
వెతికేమా ?
ఏమో !

పేలిన తారాగోళం
రాలిన కన్నీటిచుక్క—
కాలిన ఈ కడుపుఘోష
కూలిన పర్వతశిఖరం—

ఈ వేదన
కుదుటపడుట
జరిగేనా ?
నిరుపేదా !

చిరఖేదాగాధ
మహాంబుధి
విరిసిన
బడబానల
పద్మంలో
వెలిసే
విస్లవబ్రిహ్మ
నవజగత్తు
పుట్టిస్తాడో !

భవజగత్తు
గిట్టిస్తాడో !

నిరుపేదా !

దీపావళి

భూపావళి బుగ్గి చేసి
కోపావళి నగ్గి ద్రోసి
దీపావళి జరపండో
దేశదేశ జనులారా!
తెలంగాణ ఘనుల్లార!!

వ్యక్తులు పరిపాలి చే
శక్తి నశించింది నేడు
రక్తంలో అణు వణువూ
శక్తి గడించింది నేడు.

చీకటి దయ్యం వొకటే
లోకానికి రాజైతే
ఆకాశం నిలువబోదు!
అర్ధరాత్రి విలువలేదు!!

కోటి కోటి దీపాలను
బాటలలో కోట్లలలో
నాటండి ప్రజల్లార!
వేటాడండి తమస్సును

(ఇంకా)

కాలపు కల్మషము గుంజి
కదం వెనక్కి లోకిరించే
ఘను లంతా నడుం విరిగి
కదల్లేక నశించారు.

మనం వెనక్కి నడవం!
జనం వెనక్కి నడవదు
మనం జనం, జనం మనం
జనంలేంది మనం లేము.

చల్లని చమురుంటే నే
జ్వాలావళి, కీలావళి
ప్రజాబలం వుంటే నే
ప్రభుత్వాలు, రాజ్యాలూ.

లోకానికి మూల మూల
ఆకలితో కేక వేయు
నిరుపేదా! జరుపుకోరా
మకో దివ్య దీపావళి.

అగ్నిధార

ఎవడి కెరుక!

ఎవడి కెరుక!
ఆకాశం
అవతల వొక లోకం
లేనేలేదని
ఎవడి కెరుక!!
ఎవడి కెరుక!!

ఈ విశ్వంభర
స్పష్టించిన
దేవుడు లేనేలేడని
ఎవడి కెరుక!!!

వదలని సాయంకాలం
కదలని చేపల గాలం
వొకప్పి, వర్తమానమై
తల గొరిగిన మంగలికత్తికి
బలమైన నఖ రక్తం నీడలు

తీయని బలిపీఠం
చాచిన నీడలు
ప్రాచీనపు పీడలు
తెల్లవనాన్ని రంగరించిన
నానావర్ణాల కిరణాల
కణాల దినాలు

"ఇంటిగ్రేట్" ఐ
నెత్తురు కక్కి కక్కి
సాయంత్రం డాటి డాటి
యెండి, అరి, స్పల్పభారి
రాత్రి? రాత్రి?

నిరాయుధహస్తం కొట్టిన
దెబ్బకు
"బులెట్లు" వెనుతిరిగి పేలి
తుపాకీల కాళ్ళకు మ్రొక్కి
'ధాం' అనవు 'శూం' అనవు.

గతానికి బ్రతుకులేదని
ఆగతానికి మెతుకుం దని
మన కెరుకా ?

మహాత్ముల కెరుకా ?
'చర్చి'కి 'ఆర్చి బిషప్పు'కి
రాక్షసుడికి రాజుకి
భూ ఖామందుకి
మిల్ మాస్టేటుకి
ఇంకా బలం, స్థలం, జలం
వున్నాయని యెవడి కెరుక!!!

ఎవడి కెరుక
అన్యాయం గెలుస్తుందని
ఆకాశం పిలుస్తుందని ? ?
యెవడి కెరుక
ఈ చుక్కలన్ని, ఆకలి

డొక్కలున్నాయని
ఎవడి కెరుక ? ? ?

నీలాలు తేలిన నింగినిండా
కెల్లుపూచి పాడైపోతుందని
ఎవడి కెరుక ?
కస్మీళ్ళు స్వారీ పోయెడి
గగనం—(గగనుడు)
నీల నీల మేఘాంగనలను
వదలి — వదలి
శ్వేత శ్వేత చంద్రికా
శుభాంగనలను వరిస్తుందని
—వరిస్తాడని
యెవడి కెరుక ?
నిజానికి 'నిజానికి' బుజం
విరిగిం దని యెవడి కెరుక !

?

ఆ చల్లని సముద్రగర్భం
దాచిన బడబాగ్నుల మెంతో ?
ఆ నల్లని ఆకాశంలో
కానరాని భానువు లెందరో ?

భూగోళం పుట్టుకకోసం
కూలిన సురగోళ్ళా లెన్నో ?
నర మానవరూపం కోసం
జరిగిన పరిణామా లెన్నో ?

ఓక రాజును గెలిపించుటలో
ఓరిగిన నరకంతా లెన్నో ?
కృమిజీవుల పచ్చి నెత్తురులు
త్రాగని ధనవంతు లెందరో ?

అన్నార్తులు అనాథ లుండని
ఆ సవయుగ వచ్చేత దూసెమో ?
కరువంటూ కాటక మంటూ
కనుపించని కాలా లెప్పుడో ?

అణగారిన అగ్ని పర్వతం
కని పెంచిన "లావా" యెంతో ?
ఆకలితో చచ్చే పేదల
శోకంలో కోపం యెంతో ?

పసిపాపల నిదుర కనులలో
మురిసిన భవితవ్యం యెంతో ?
గాయపడిన కవిగుండెల్లో
వ్రాయబడని కావ్యా లెన్నో ?

కుల మతముల సుడిగుండాలకు
బలిగాని పవిత్రు లెందరో ?
భరతావని బలపరాక్రమం
చెర పీడే దిం కెన్నాళ్ళకో ?

అనంత సంగ్రామం

అనాదిగా సాగుతోంది
అనంత సంగ్రామం
అనాధుడికీ, ఆగర్భ
శ్రీమంతుడికీ మధ్య.

వైద్యం చేసే వైతుకు
భూమి లేదు, పుట్ర లేదు,
వైతులరక్తం త్రాగే
జమిందార్లకి కొమ్ములు.

మిల్లు నడిపి, కోట్ల డబ్బు
కొల్లగ లాభం తెచ్చే
కూలోనిది కాదు మిల్లు,
మిల్ మ్యాగ్నే టొకసేటు.

శత్రువులను యుద్ధంలో
చిత్రంగా వధ చేసిన
పేదసైనికునికి 'సున్న'—
రాజ్యమంత రాజులదే.

మధనపడే మేధావులు
శాస్త్రజ్ఞులు, విద్వాంసులు
కనిపెట్టిన అణుశక్తికి
ప్రభుత్వాల కంట్రోళ్లు.

కర్షకులు, కార్మికులు
మననపడే మేధావులు
తమ శ్రమలకు తగినఫలం
ఇమ్మంటే "తిరుగుబాటు!"

పావుకాను వడ్డీలకు
జమీందార హింసలకు
వేగలేక ఓగలేక
తిరగబడితె "అతివాదం?"

అనలదాహం

ఎటు చూచిన
చటులానల
పటుదాహం
ప్రబలుతోంది,

మన భారత
జనయిత్రీ
ఘన ఫాలం
జనసామా
న్య నవోజ్వల
చైతన్య
జ్యోతులతో
వెలుగుతోంది
వెలుగుతోంది.

భూత కాల
భేతాళుడు

పాతాళపు
పర్రలలో

ఇరుకొక్కని
మరణించెను ;

వర్తమాన
మార్తాండుని
కృధానిదాఘంలో

సామ్రాజ్యపు
సాంద్ర హిమం
రాలి, గాలితో కలసెను.

నవభారత
యువకులారా !
కవుల్లార !
కథకులార !

భవితవ్యపు
హవనానికి
హోతలు ;
నూతన
భూతల ని
ర్మాతలు మీరే, మీరే

స్వకుక్షింభర
రక్షస్తతి
పక్షాలను
విరగ్గొట్టి
సమిధలుగా
తే లెండోయ్,

సమతా
జమదగ్ని
కుమారులార !
శ్రమజీవుల
సమభావుల
అమృతసిద్ధి
సుముహూర్తా
గమనానికి
ఆమిత దుఃఖ
సముద్రాలు
మథించండి ;
విశ్రామభోగి
సమూహాల్ని
వధించండి
లే లెండోయ్,
ఎటు చూచిన
చటులానల
పటుదాహం
ప్రబలుతోంది.

అగ్నిధార

నడిగడ్డ

చుట్టూ సముద్రం పొంగి
నట్ట నడిగడ్డను మింగి
అంతా ఏకం చేస్తుం
దంతా ఒక టౌతుంది.

నడిగడ్డను సముద్రాన
పడకుండా కాపాడే
బడాయి నీ కెందుకు? రాజా!
లడాయి నీ కెందుకు?

గుట్టల్ని, పుట్టల్ని మింగుతూ
చుట్టూ సముద్రం పొంగింది
నట్ట నడిగడ్డను కాపాడే
దిట్టరితనం నీలో లేదోయి.

నాలుకలు చాస్తూ సంద్రం
నేలను నాకేస్తున్నది ;
కూలిపోతుంది హిమాచలం
రాలిపోతుంది సూర్యగోళం.

నీ తుపాకి నిప్పులతో
చేతులు కాల్చేసుకోకు
నీళ్ళమీద నిప్పులు పడి
చలబడకపోతాయా ?

నడిగడ్డ కడుపులోని
నదులుకూడ అటువైపే
సముద్రాన్ని రమ్మంటూ
సైగలు చేస్తున్నవిరా !

అంతర్బహిశ్చ తత్సర్వం
శత్రువులే నిండినారు
ఇంకేమి బింకంరా ! ఓ
లంకాద్వీపపు రాజా !

అగ్నిధార

మువ్వన్నెల రత్నరాశి
రువ్వుతూ అడె నచ్చె నదే
ఉవ్వెత్తున ఆభోనిధి !
కెవ్వు మనెను రాజుగుండె.

పదే పదే అనేస్తా!

ఇదే మాట ఇదే మాట
పదే పదే అనేస్తాను.

ఖదం తొక్కి పదం పాడి
ఇదే మాట అనేస్తాను.

ఎదల్లోన, రొదల్లోన
సాదల్లోన, గదుల్లోన
ఇదే మాట ఇదే మాట
పదే పదే అనేస్తాను.

జగ త్తంత రగుల్కొన్న
కృధాజ్వాల వృధాపోదు.

అడుగడుగున యెడదనెత్తు
గడగడ మని త్రొగినావు.

(రాళ)

అగ్నిధార

పడతుల మానాలు దోచి
గుడగుడ మని 'చుక్క' తాగి
జడియక కూర్చుండినావు
మడికట్టుక నిలిచినావు.

దగాకోరు బటాచోరు
రజాకారు పోషకుడవు.

ఊళ్ళ కూళ్ళ అగ్గి పెట్టి
యిళ్ళన్నీ కొల్లగొట్టి
తల్లి పిల్ల కడుపుకొట్టి
నిక్కిన దుర్మార్గ మంత
నీ బాధ్యత నీ బాధ్యత.

'కోటిన్నర' నోటి వెంట
పాటలుగా మాటలుగా
దిగిపొమ్మని దిగిపొమ్మని
ఇదే మాట ఆనేస్తాము.

వద్దంటే గద్దె దొక్కి
పెద్దరికం చేస్తావా!

మూడుకోట్ల చేతులు నీ
మీడను పడ్లతోస్తాయి
మెడనే విడదీస్తాయి.

నీకు నిలుచు హక్కు లేదు
నీ కింకా దిక్కు లేదు.

చరిత్ర బొంగరం తిరిగి
కిరీటాలు నేల కొరిగి
ధరాధిపులు నశిస్తుంటే
బరాయెనాం నవ్వాబా!
పరాక్రమం చూపేవా?

'దిగి పొమ్మని జగత్తంత
నగారాలు కొడుతున్నది.

'దిగిపోవోయ్ తెగిపోవోయ్
తెగిపోవోయ్ దిగిపోవోయ్"

ఇదే మాట ఇదే మాట
పదే పదే అనేస్తాను.

1-89


బోల్. ఏజంట్స్:

సాహితీ నికేతనము

327, కసిడెన్సి రోడ్, హైద్రాబాదు.

Check List

Book Number	AALO2A129	Date	25/09/21
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CT, 121, 86		
Missing Pages	NO		
Prepared	Lakshmi	Scanned	K. Amrutha
BOOK SIZE	H 7.0 W 4.9	Pages	134


Cutting
Daveed [M]